# 10

# క్రైస్తవ కానుక

ఆయన యొద్దనుండి మనమేమి పొందుతున్నామో దానిని పొందిన ప్రకారమును, అనుపాతముగాను ప్రభువునకు మనం యివ్వడానికి హేతువుంది. మనం కలిగియున్న ప్రతిదీ ఆయననుండి వచ్చినవే. ఆయననుండి మనం పొందనిది మనకేదీ లేదు (1 కొరింథీయులకు 4:7). మనం యిచ్చినప్పుడు, ఆయన మనకు ప్రసాదించిన ఆ యీవులలోనుండియే మనమాయనకు యిస్తాం.

క్రొత్త నిబంధన ప్రధానాంశాల్లో కానుకల సమర్పణ ఒకటేమీ కాదు. ప్రభువైన యేసూ, క్రొత్త నిబంధన లేఖకులూ డబ్బును ఉపయోగించడాన్ని గూర్చి ఏమియు బోధించలేదని చెప్పడం కాదు, ఎందుకంటే బైబిల్లోని ప్రధానాంశాలలో అది యొకటి.

## డబ్బుపై యేసు బోధలు

కొండమీద ప్రసంగంలో, యేసు యిలా అన్నారు,

> భూమిమీద మీకొరకు ధనమును కూర్చుకొనవద్దు; ఇక్కడ చిమ్మెటయు, తుప్పును తినివేయును, దొంగలు కన్నమువేసి దొంగిలెదరు. పరలోకమందు మీకొరకు ధనమును కూర్చుకొనుడి; అచ్చట చిమ్మెటయైనను, తుప్పైనను దాని తినివేయదు, దొంగలు కన్నమువేసి దొంగిలరు (మత్తయి 6:19, 20).

ధనము పట్ల ఈలాటి విధానానికి ఆధారము విశ్వాసం. "నేడుండి రేపు పొయిలో వేయబడు అడవి గడ్డిని దేవుడీలాగు అలంకరించిన యెడల, అల్ప విశ్వాసులారా, మీకు మరి నిశ్చయముగా వస్త్రములు ధరింపజేయును గదా!" (మత్తయి 6:30) అని యేసు కొనసాగించారు. మనం ఆయనకు యిచ్చేదాన్ని బట్టి దేవుడు మరల మనకు తిరిగి యిస్తాడని మనం నమ్మినప్పుడు మనం అతి శ్రేష్ఠమైన దాన్ని యిస్తాం (2 కొరింథీయులకు 9:6, 10, 11).

పేదలకు ధర్మం చేసే సంగతిని గూర్చి యేసు చర్చిస్తుండగా, అది రహస్యంగాను బహిరంగపు ప్రదర్శన లేకుండగను చేయాలని ఆయన చెప్పారు. ఈ విధంగా యిచ్చేవారికి దేవుడు ప్రతిఫలమిస్తాడు (మత్తయి 6:1–4). "మనుష్యులు మీకు ఏమి చేయవలెనని మీరు కోరుదురో ఆలాగుననే మీరును వారికి చేయుడి" అనే సూత్రం (మత్తయి 7:12) అవసరతలో ఉన్నవారికి సహాయము చేయడంలో మనలను పాలింపవలసియుంటుంది.

తనకు కలిగియున్నదంతయు అమ్మి బీదలకిమ్మని యేసు ధనవంతుడైన యువకునికి చెప్పారు. "నన్ను వెంబడించుమని" కూడా ఆయన అతనితో అన్నారు (మత్తయి 19:21బి).

విదితంగా, ఆ యువకుని సొత్తు అతని కైవశం చేసికొన్నట్టుంది. అది అతనికి ఉన్నంత కాలం, ధ్యాన భంగం లేకుండ అతడు యేసును వెంబడించలేడు. ఆ యువకుడు వ్యసనపడుతూ వెళ్లిపోయాడు (మత్తయి 19:22). దానికి భిన్నంగా, అపొస్తలులు, యేసుతో కాలం గడపడానికి తమకు కలిగియున్నవాటిని విడిచిపెట్టారు (లూకా 5:11). ఈ ఉదాహరణలనుండి, యేసుకు అర్పణము చేసికొన్న అనుచరులవలె ఉండకుండ మనలను వేరుచేసేది ఏదైనా – డబ్బయినా, బంధువులైనా, వ్యాపారమైనా, యింకేదైనా, దానినుండి మనం వేరు చేసుకోవాలి.

> తూరు, సీదోను అనే తీరప్రాంతంలో బోధిస్తుండగా, యేసు యిలా అన్నారు,
> ... ఇయ్యుడి, అప్పుడు మీకియ్యబడును; అణచి, కుదిలించి, దిగజారునట్లు నిండు కొలతను మనుష్యులు మీ ఒడిలో కొలుతురు. మీరు ఏ కొలతతో కొలుతురో ఆ కొలతతోనే మీకు మరల కొలువబడు(ను) (లూకా 6:38).

మరో సందర్భంలో యేసు యిలా అన్నారు, "మీకు కలిగినవాటిని అమ్మి ధర్మము చేయుడి, పాతగిలని సంచులను పరలోకమందు అక్షయమైన ధనమును సంపాదించుకొనుడి; అక్కడికి దొంగరాదు; చిమ్మెటకొట్టదు" (లూకా 12:33).

పరిసయ్యులచే పరీక్షింపబడినప్పుడు, ప్రభుత్వానికి యివ్వవలసింది ప్రభుత్వానికిని దేవునికి యివ్వవలసింది దేవునికిని చెల్లించుడని యేసు బోధించారు (మత్తయి 22:21). మనం దేవునికి యివ్వడంలో తప్పిపోతే, న్యాయంగా ఆయనకు ఏమి చెందుతుందో దాన్ని మనం ఉంచుకొంటున్నాం, అది దేవునియొద్ద దొంగిలించడమైయుంది (మలాకీ 3:8 చూడు).

## ఆది క్రైస్తవులు డబ్బును ఉపయోగించడం

ఆది సంఘంలో కొందరు నిరుపేదలైనప్పుడు (అనాథలైనప్పుడు) యితర సభ్యులు తమ సామర్థ్యం కొలది వారికి సహాయం చేశారు. తమకు సొత్తుగానున్న సమస్తమును అమ్మలేదు, కాని యితరుల అవసరతలకు సరఫరా చేయగలుగునట్లు వారి సొత్తులలో ఎంతో కొంత అమ్మివేశారు (అపొస్తలుల కార్యములు 2:45; 4:36, 37). వారి యిండ్లను వారు అమ్మివేయలేదు, క్రైస్తవులు యిండ్లు కలిగియున్నట్టున్న వాస్తవంనుండి యిది విదితమైయుంది (అపొస్తలుల కార్యములు 12:12; 21:8; రోమా 16:5; 1 కొరింథీయులకు 16:19; కొలొస్సయులకు 4:15; ఫిలేమోను 2; 2 యోహాను 10). క్రైస్తవులందరు సమానమైన సొంతగాళ్లుగా ఉండాలనేది గురి కాదు, కాని అవసరతలో ఉన్నవారికి యివ్వాలనేదే. వ్యక్తిగతమైన అవసరతనుబట్టి దయా సహాయం పంచబడింది (అపొస్తలుల కార్యములు 2:45; 4:35). మనం యివ్వవలసింది ...

- క్రమముగా – వారములో మొదటి దినాన (1 కొరింథీయులకు 16:2).
- అనుపాతముగా – మనం వర్ధిల్లినకొలది (1 కొరింథీయులకు 16:2).
- సామర్థ్యము కొలది – మనకు కలిగియున్నదానిమీద ఆధారపడి (2 కొరింథీయులకు 8:12).

- *ఉద్దేశపూర్వకంగా* – మన హృదయంలో నిశ్చయించుకున్నట్టు (2 కొరింథీయులకు 9:7).
- *సంతోషముగా* – సణుగుకొనక (2 కొరింథీయులకు 9:7).
- *ధారాళముగా* – పిసినితనముగా కాక ధారాళంగా (2 కొరింథీయులకు 9:7; రోమా 12:8).
- *ఇష్టపూర్వకంగా* – బలవంతముగా కాక (2 కొరింథీయులకు 9:7).

మనం కోరుకున్నట్టు దేవుని దీవెనలను మనం ఉపయోగించుకొనవచ్చును, కాని వాటిని మనం ఎలా వినియోగించామో దానికి లెక్క చెప్పవలసినవారమై ఉన్నాం (మత్తయి 25:19; లూకా 16:2; 19:15; అపొస్తలుల కార్యములు 5:4 చూడు). ఆయన మనకు ఏమి దయచేశాడో, దాని విషయములో మనము మంచి గృహ నిర్వాహకులవలె ఉండాలని ఎదురు చూస్తాడు. "దేవుని నానావిధమైన కృపవిషయమై మంచి గృహ నిర్వాహకులై యుండి, యొక్కొకడు కృపావరము పొందినకొలది యొకనికొకడు ఉపచారము చేయుడి" (1 పేతురు 4:10). మనకు కలిగిన ప్రతిదీ దేవునిదే (అపొస్తలుల కార్యములు 4:32). "భూమియు దాని పరిపూర్ణతయు ప్రభునివైయున్నవి" (1 కొరింథీయులకు 10:26). "నీకు కలిగినవాటిలో పరునివలన నీవు పొందనిది ఏది?" (1 కొరింథీయులకు 4:7) అని పౌలు అడిగాడు. ఈ ప్రశ్నకు జవాబు "ఏమియు లేదు" అనేదే. మనం యిచ్చినప్పుడు, ఆయన మనకు యిచ్చినదానిలో కొంత మాత్రమే మనము దేవునికి యిస్తున్నాం.

"మేము నీకిస్తున్నాం కాని అది నీ సొంతమే" అనే పాట బైబిలు ఉపదేశాన్ని రమ్యంగా వ్యక్తపరుస్తుంది:

మేము నీకిస్తున్నాము కాని అది నీ సొంతమే,
ఆ ఈవి ఏదైనను సరే;
మాకు కలిగియున్న సమస్తము నీదే,
ఒక నమ్మిక, ఓ ప్రభువా, నీనుండి.

మేము నీ ఔదార్యమును ఈ విధంగా
గృహనిర్వాహకులుగా నిజంగా పొందాం,
మరియు సంతోషంగా, నీవు మమ్ము దీవించినట్టుగా,
నీకు మా ప్రథమ ఫలములు యిస్తున్నాం.[1]

ఔదార్యంగా ప్రభువుకు మనం యివ్వలేకపోయినట్టు మన ఆర్థిక వ్యవస్థను మనం మేనేజ్ చేసేవారమైతే, మనం మంచి గృహ నిర్వాహకులం కాము. మనం యిచ్చిన మీదట, మనకు కలిగియున్న మిగిలినదాన్ని ఉపయోగించడంలో అశ్రద్ధ చేయకూడదు. మనం యివ్వడంలో ఎంత బాధ్యులమైయున్నామో, మనం ఉంచుకున్న దానిని వినియోగించడంలోను అంతే బాధ్యత కలవారమైయుంటాం.

మనం ధారళంగా యిస్తే, ఆయన యొద్దనుండి మనం ధారాళంగా పొందుతామనే అభయాన్ని దేవుడు యిచ్చాడు. మనం విత్తిన ప్రకారం పంట కోస్తాం (2 కొరింథీయులకు

9:6; గలతీయులకు 6:7). తాను విత్తినదాని ప్రకారమే వ్యవసాయకుడు పంటను ఎదురు చూస్తాడు. దేవుడు మనకు ధారాళంగా యివ్వాలని ఎదురు చూస్తే, మనం ఆయనకు ఔదార్యంగా యివ్వవలసియుంటుంది. సంతోష హృదయంతో యిచ్చేవారిని ఆయన ప్రేమిస్తాడు (2 కొరింథీయులకు 9:7).

మనం ఆయనకు యివ్వడంలో దేవుడు మనకు ఎక్కువగా యివ్వడంలోని కారణం స్వార్థపరమైన మన వాంఛలను విలాసంగా తీర్చుకొనడానికి కాదు. యాకోబు క్రైస్తవులకు యిలా రాశాడు: "మీరడిగినను మీ భోగముల నిమిత్తము వినియోగించుటకై దురుద్దేశముతో అడుగుదురు గనుక మీకేమియు దొరకుటలేదు" (యాకోబు 4:3). ఆయన పనిని మనం బలపరచేలా మనం యిచ్చేదానికి బదులుగా దేవుడు మనలను ఆశీర్వదిస్తాడు:

> విత్తువానికి విత్తనమును తినుటకు ఆహారమును దయచేయు దేవుడు మీకు విత్తనము దయచేసి విస్తరింపచేసి, మీరు ప్రతి విషయములో పూర్ణౌదార్య భాగ్యముగలవారగునట్లు, మీనీతి ఫలములు వృద్ధిపొందించును. ఇట్టి ఔదార్యమువలన మాద్వారా దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లింపబడును (2 కొరింథీయులకు 9:10, 11).

స్వార్థపరమైన ఉద్దేశాలు మన యిచ్చుటకు ఆధారమైయుండకూడదు. మన సొంత సొత్తు విస్తరించేలా చేసికొనడానికి యివ్వకూడదు; మన వినోదాలను, సుఖాలను, భోగాలను, మన సామాజిక స్థితిని పెంచుకోవాలనే, తీర్చుకోవాలనే ఉద్దేశంతో యివ్వకూడదు. ఇవ్వడంలోని మన ఉద్దేశం దేవుని పనిని బలపరచాలని ఉండాలి. ఆయన పనిని బలపరచేలా మనం ఏమి పొందామో దాన్ని ఉపయోగించడంలో మనం దేవుని మొదటిగా ఉంచినట్టయితే, మన అవసరతలు తీర్చే పనిని ఆయన చూస్తాడు (మత్తయి 6:33) మరియు మనం మంచి ఉద్దేశాల కొరకు యివ్వడంలో ముందుకు వెళ్లతాం. మన అవసరతలు తీర్చబడడానికే గాక, తిరిగి ఆయనకు మనం పూర్ణ ఔదార్యంతో యివ్వగలుగునట్లు ఆయన మనకు యిచ్చేలా మనమాయనకు యివ్వాలి.

## ఈవి యొక్క పరిమాణం

ఈవి యొక్క గొప్పతనం ఏ విధంగా తీర్మానించబడుతుంది? ఈ క్రింది ప్రమాణంచే అది కొలవబడుతుంది:

1. *ఈవి యొక్క విలువ.* దేవాలయపు కానుకల పెట్టెలో ధనవంతులు అధికమైన డబ్బును వేస్తుండగా, అపొస్తలులు బహుగా యింప్రెస్ అయ్యారు. యేసు అలా చూడలేదు. వారి కానుకలు అనంగీకారములని ఆయన చెప్పలేదు, కాని వారి ఈవులు అత్యంత గొప్పవి కావని ఆయన అన్నారు (మార్కు 12:41-44).

2. *ఇచ్చువాడు కలిగియున్నదానితో అతడిచ్చునది పోల్చబడుతుంది.* "శక్తికి మించి కాదు గాని కలిమి కొలదియే యిచ్చినది ప్రీతికరమవును" (2 కొరింథీయులకు 8:12). ధనవంతులు తమకు కలిగిన ధన సమృద్ధిలోనుండి వేసిరి గాని, ఈ బీద విధవరాలు తన జీవనమంతయు వేసినందున కానుకల పెట్టెలో డబ్బులు వేసినవారందరి కంటెను ఈమె ఎక్కువ వేసెనని యేసు చెప్పారు (మార్కు 12:41-44).

3. *ఇచ్చినవానికి అయ్యే ఖర్చు.* యెహోవాకు బలియర్పించడానికి గాను అరౌనాకు సొంతమైయుండిన కళ్లమును దావీదు కొనాలని కోరాడు. దావీదు రాజు కోరితే అరౌనా తన సొత్తును అతనికి ఉచితముగా యివ్వడానికి యిష్టపడ్డాడు. అందుకు దావీదు యిలా ప్రత్యుత్తరమిచ్చాడు: "... వెల యిచ్చి నీయొద్ద కొందును, వెల యియ్యక నేను తీసికొనిన దానిని నా దేవుడైన యెహోవాకు దహనబలిగా అర్పించనని అరౌనాతో చెప్పి ..." (2 సమూయేలు 24:24బి).

4. *యిచ్చువానికి విలువ.* కానుక ఒకటి బహు ఖరీదైయుండవచ్చు; అది యిచ్చువానికి ప్రాముఖ్యమైనది కానప్పుడు, అతడు యిచ్చేది విలువలేనిది లేక పనికిమాలినదై ఉంటుంది. దేవుడు మనలను అమూల్యమైన క్రీస్తు రక్తముచేత విమోచించాడు (1 పేతురు 1:18, 19). పరలోక సైన్య సమూహములకు పైగా క్రీస్తు హెచ్చింపబడినవాడైయున్నాడు. గనుక దేవుడు యివ్వగల అత్యంత శ్రేష్ఠమైన బహుమానంగా ఆయన ఉన్నాడు.

5. *యిచ్చుటలో యిచ్చువాని సమర్పణ.* మాసిదోనియవారు తమ కానుకలను యివ్వడం మాత్రమే కాదు, వారు తమ్మును తామే యిచ్చుకున్నారు (2 కొరింథీయులకు 8:5). అనేకసార్లు మన సహాయం యిచ్చేదానికంటే, లేక యితరుల అవసరతలకు మనలను మనమే యిచ్చుకొనడంకంటే డబ్బు యివ్వడం సులభమే.

6. *పొందువాని అవసరత, పొందువానికి లభ్యమయ్యే విలువ.* పొందువాని అవసరత తీర్చేది కాకుంటే పెద్ద, విలువైన బహుమానం గొప్ప విలువయ్యింది కాదు. యేసు మానవ జాతికి మహా గొప్ప ఈవియే ఎందుకంటే మనం చెల్లించలేని పాప ఋణాన్ని ఆయన చెల్లించారు (రోమా 5:8).

7. *పొందేవాని మనో భావం.* బహుమానం పొందేవాని అవసరత తీర్చేదైనా, పొందేవాడు దాన్ని స్వీకరించనట్టయితే, అది గొప్ప బహుమానమైయుండదు. అదే బహుమానం యితరులకు గొప్పదైయుండవచ్చు కాని ఆ బహుమానాన్ని అభినందించలేని వారికి అది విలువలేనిదైయుంటుంది (అపొస్తలుల కార్యములు 13:46; రోమా 2:4, 5 చూడు). రక్షింపబడువారికి యేసు అత్యున్నతమైన బహుమానమైయుండగా; ఆయనకు లోబడనొల్లనివారికి ఆయన "అడ్డు రాయియు అడ్డు బండయు ఆయెను" (1 పేతురు 2:8).

8. *ఇచ్చువాని మనో భావం.* ఒక బహుమానము గొప్ప బహుమానం ఎప్పుడవుతుందంటే, దానిని యిచ్చువాని మనోభావమే మహా గొప్ప పరీక్షయై ఉంటుంది. దేవుడు (తన కుమారుని) యేసును యిచ్చాడు, ప్రేమను బట్టి యేసు తన్నుతాను అప్పగించుకున్నారు (యోహాను 3:16). ప్రేమ లేకుండ, బహుమానం యిచ్చేవానికి విలువ ఉండదు (1 కొరింథీయులకు 13:3).

మనము ఈవులను విలువ కట్టినప్పుడు, బహుమానాలకున్న ఏ కొలత ప్రకారమైనా, యేసు ఎన్నడూ యివ్వబడనంత మహా గొప్ప బహుమానమైయున్నట్టు మనమందరం అంగీకరించి తీరవలసిందే. బహుమానం యొక్క ప్రశస్తతను అంచనా వేయునప్పుడు, ఏ ఈవి యొక్క కొల పరిమాణం చొప్పునైనా ఎన్నడూ యివ్వలేనంత గొప్ప బహుమానమై

యేసు ఉన్నాడని మనం ఒప్పుకోక తప్పదు. మనం బహుమానం యొక్క ప్రశస్తతను కొలిసి చూచే సమస్త ప్రమాణాలను ఆయన నెరవేర్చువాడైయుంటారు. దేవుని యొక్కయు, యేసు యొక్కయు మాదిరిని వెంటాడుతూ, గొప్పగా యిచ్చువారమగుటకు రూపొందుదాం.

## దశమాంశం

క్రైస్తవ కానుకలకు దశమ భాగము తప్పనిసరియా? క్రైస్తవులు దశమ భాగాలు యివ్వాలా?

"దశమ" భాగం యివ్వడమంటే పదియవ వంతు యివ్వడం. బైబిల్లో మొదటిసారిగా పదియవ వంతు ప్రస్తావించబడింది, అబ్రాహాము మెల్కీసెదెకుకు యుద్ధంలోని కొల్లసొమ్ములో పదియవ వంతు యిచ్చినట్టు (ఆదికాండము 14:20). అబ్రాహాము పదియవవంతు యిచ్చినట్టు ఉన్న రికార్డు యిదే. తన మార్గములో కాపాడి తినుటకు ఆహారము, ధరించుకొనుటకు వస్త్రములను దయచేస్తే, ఆయన తనకిచ్చే యావత్తులో దశమాంశం యిస్తానని యాకోబు దేవునితో ప్రమాణం చేశాడు (ఆదికాండము 28:20-22). ఎప్పుడు ఎవరికి అతడు దశమ భాగమిచ్చింది బైబిలు ఏ సూచనా యివ్వలేదు. ధర్మశాస్త్రానికి ముందు పదియవ వంతులకు ఉన్న రెఫరెన్సులు యివే.

సీనాయి పర్వతమునొద్ద మోషే ద్వారా దేవుడు ఇశ్రాయేలీయులకు బయలుపరచిన ధర్మశాస్త్రమందు మొదటిగా "పదియవవంతు" అనేది కన్పిస్తుంది (లేవీయకాండము 27:30). లేవీ గోత్రమునకు జీతముగా దశమ భాగమిమ్మని ధర్మశాస్త్రం శాసించింది. బలులు అర్పించడంలోను, దేవాలయపు పనిని జరిగించుటలోను యిది వారికి సపోర్టుగా అనుగ్రహించబడింది (సంఖ్యాకాండము 1:50, 51). వారి సపోర్టుకొరకు ఇశ్రాయేలీయులు యిచ్చింది స్వేచ్ఛార్పణ కాదు. అది ప్రజల మీద విధింపబడిన పన్నువంటిది (లేవీయకాండము 27:30).

> ఇదిగో లేవీయులు చేయు సేవకు, అనగా ప్రత్యక్షపు గుడారము యొక్క సేవకు నేను ఇశ్రాయేలీయుల యొక్క దశమభాగములన్నిటిని వారికి స్వాస్థ్యముగా ఇచ్చితిని (సంఖ్యాకాండము 18:21).

> అయితే లేవీయులు ప్రత్యక్షపు గుడారము యొక్క సేవచేసి, ... ఇశ్రాయేలీయుల మధ్యను వారికి స్వాస్థ్యమేమియు ఉండదు. ఇది మీ తరతరములకు నిత్యమైన కట్టడ. అయితే ఇశ్రాయేలీయులు యెహోవాకు ప్రతిష్ఠార్పణముగా అర్పించు దశమ భాగములను నేను లేవీయులకు స్వాస్థ్యముగా ఇచ్చితిని. "అందుచేతను వారు ఇశ్రాయేలీయుల మధ్యను స్వాస్థ్యము సంపాదింపకూడదని వారితో చెప్పితిని" (సంఖ్యాకాండము 18:23, 24).

ఇశ్రాయేలు కనానులో ప్రవేశించినప్పుడు, కొనసాగింపబడే స్వాస్థ్యముగా వారి గోత్రముల మధ్య భూమి పంపిణీ చేయబడింది. లేవీ గోత్రమునకిచ్చిన భాగం యితర గోత్రములవారికి యిచ్చిన భూభాగమునకు సాటి కాదు. ఇతర గోత్రములవారు యిచ్చే దశమాంశాలు వీరి అవసరతలకొరకు ఏర్పరచబడింది. దశమాంశం ఋణంగా చెల్లించబడింది (ద్వితీయోపదేశకాండము 26:12), స్వేచ్ఛార్పణముగా కాదు.

కానుకలు, ఆదేశింపబడిన అర్పణలు, స్వేచ్ఛార్పణలు దశమ భాగములతో పాటు అర్పించబడ్డాయి (లేవీయకాండము 23:37, 38). వీటివలనను దశమ భాగముల వలనను యాజకులు మేలు పొందారు. ఆలయ సంబంధమైన కార్యములు, పేదలకొరకైన అర్పణలు, మరియు యితర అవసరతలు ఈ అర్పణలవలన పోషింపబడ్డాయి (ద్వితీయోపదేశకాండము 16:10, 11), మరియు పొలంలో పరిగే ఏరుకొనడంవలన పేదలు ఆదుకోబడ్డారు (ద్వితీయోపదేశకాండము 24:19–21).

దశమాంశములును ధర్మశాస్త్రంచే డిమాండ్ చేయబడిన (అధికార పూర్వకంగా కోరబడిన) యితర అర్పణలను యివ్వడంలో ఇశ్రాయేలు తప్పిపోయినందున, దేవుడు వారి పోషణాధారాలను బిగబట్టాడు. అది దొంగిలించుటగా ఆయన భావించాడు.

> "మానవుడు దేవునియొద్ద దొంగిలునా? అయితే మీరు నాయొద్ద దొంగిలితిరి; 'దేనివిషయములో మేము నీయొద్ద దొంగిలితిమని' మీరందురు. పదియవ భాగమును ప్రతిష్ఠితార్పణలను ఇయ్యక దొంగిలితిరి. ఈ జనులందరును నాయొద్ద దొంగిలుచునే యున్నారు, మీరు శాపగ్రస్తులైయున్నారు. నా మందిరములో ఆహారముండునట్లు పదియవ భాగమంతయు మీరు నా మందిరపు నిధిలోనికి తీసికొనిరండి; దీని చేసి మీరు నన్ను శోధించినయెడల నేను ఆకాశపు వాకిండ్లను విప్పి, పట్టజాలనంత విస్తారముగా దీవెనలు కుమ్మరించెదనని" సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు. "మీ పంటను తినివేయు పురుగులను నేను గద్దించెదను, అవి మీ భూమి పంటను నాశనము చేయవు, మీ ద్రాక్షచెట్లు అకాలఫలములను రాల్పకయుండునని" సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు. "అప్పుడు ఆనందకరమైన దేశములో మీరు నివసింతురు గనుక అన్యజనులందరును మిమ్మును ధన్యులందురని" సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు (మలాకీ 3:8–12).

బబులోను చెరనుండి తిరిగి వచ్చిన తరువాత, ఇశ్రాయేలీయులు పదియవ వంతుల నిచ్చారు. క్రొత్త నిబంధనను ప్రతిష్ఠించిన క్రీస్తు మరణంవరకు పదియవ వంతు యివ్వడం జరిగింది (హెబ్రీయులకు 9:15–17).

యేసు మరణంతో, క్రొత్త నిబంధన ప్రతిష్ఠించబడడంతో (హెబ్రీయులకు 9:15–17), దశమాంశం గూర్చి ఏమియు చెప్పబడలేదు. లేవీయులు మరియు యాజకులు సపోర్టుగా ధర్మశాస్త్రం దశమ భాగాన్ని ఆజ్ఞాపించినందున, యిది నిజం కావచ్చు. క్రైస్తవులందరు దేవుని యాజకులే అయ్యున్నందునను (1 పేతురు 2:9; ప్రకటన 1:6; 5:10), ధర్మశాస్త్రం రద్దు చేయబడినందునను (గలతీయులకు 3:24, 25; ఎఫెసీయులకు 2:14, 15; కొలొస్సయులకు 2:14; హెబ్రీయులకు 7:12, 19), పదియవ వంతు యికనేమాత్రం కోరబడలేదు. నేడు మనం క్రొత్త నిబంధన క్రింద ఉన్నాం. మనం వర్ధిల్లిన కొలది (1 కొరింథీయులకు 16:2) మన హృదయంలో నిశ్చయించుకున్న ప్రకారం యివ్వవలెనని మనం ఉపదేశింపబడ్డాం (2 కొరింథీయులకు 9:7).

ఇవ్వమని క్రొత్త నిబంధన క్రైస్తవులకు ఉపదేశించింది కాని ఎంత అని మాత్రం చెప్పలేదు. దేవుడు మనకు యివ్వాలని ఎదురు చూస్తే, మనం ఆయనకు యివ్వాలి. ఆయన మనకు దయచేసినవాటికి మనం మంచి గృహనిర్వాహకులమైయుండాలి. మనం యిచ్చిన దానికి ప్రతిఫలంగా యిస్తానని దేవుడు వాగ్దానం చేశాడు (2 కొరింథీయులకు

9:6). ఇచ్చు దేవుని మనం సేవిస్తున్నందున, ఆయన నడిపింపును వెంబడించి ఔదార్యంగా యివ్వ నేర్చుకోవాలి.

క్రైస్తవులు యివ్వగల కానుకలలో, డబ్బు, సొత్తు, సమయం, మనకు కలిగియున్న దానిని కూడ చేర్చవచ్చు. వ్యక్తిగతమైన శ్రద్ధకు, ఆతిథ్యానికి పౌలు ఫిలేమోను యొక్క సహాయం కోరాడు (ఫిలేమోను 20–22). ఇది వ్యక్తిగతమైన యిచ్చుట, సంఘం ద్వారా కాదు.

పేదలకు సహాయం చేయడానికిని, సువార్త ప్రకటనకు సపోర్టు చేయడానికిని స్థానిక సంఘాలచే బహుమానాలు పోగుచేయబడవచ్చు (1 కొరింథీయులకు 9:6–14; 16:1, 2; ఫిలిప్పీయులకు 4:15). ఈ పనుల నిమిత్తము వారములో మొదటి దినమైన ఆదివారమున కానుకలను తీసికొనవచ్చు. అది సంఘము క్రమముగా కూడుకొను సమయమైయుంది (1 కొరింథీయులకు 16:1, 2).

డబ్బును పొందడానికి లాటరీలు, వేలం పాటలు, లేక యితర ఏర్పాటులను అనుసరించడానికి క్రొత్త నిబంధన అనుమతి యివ్వలేదు. ఈ విధానాలలో ప్రజల యొద్దనుండి డబ్బు గుంజడం స్వేచ్ఛగా యివ్వబడేది కాదు. ఈ ఆటలు ఆడేవారు సాధారణంగా ప్రభువుకు యివ్వాలనే వాంఛ కలిగినవారు కారు, సంపాదించాలనే బుద్ధితో డబ్బు పోగుచేస్తారు.

## సంగ్రహం

ఇచ్చుట ప్రాముఖ్యమైనది. ఇవ్వనివారు యేసువలె ఉండ నేర్చుకున్నవారు కారు. ఆయన దిగి వచ్చి ఎలా యివ్వాలో ప్రదర్శించారు (2 కొరింథీయులకు 8:9). ఏ ప్రమాణంవలనైనా ఆయన ఏ బహుమానం కంటెను మహా గొప్ప బహుమానాన్ని యిచ్చారు.

దేవుడు మనకు యిచ్చినవాటి విషయంలో గృహ నిర్వాహకులుగా, ఆయన మన చేతుల్లో పెట్టినవాటిని ఎలా ఉపయోగించామో లెక్క చెప్పవలసినవారమైయున్నాం. తన పనికి సపోర్టు చేయడానికి మనం కొంత యిచ్చునట్టుగా దేవుడు మనకు యిస్తున్నాడని మనం గమనించాలి.

విచక్షణ లేకుండ డబ్బును విసరివేయడం ఔదార్యం గలవారముగా మనలను చేయదు. ఏది ప్రాముఖ్యమైనదో దాన్ని బలపరచడానికి మనకున్నది యిచ్చినప్పుడు – జ్ఞానయుక్తంగా మేనేజ్ చేసినప్పుడు మనం ధారాళముగా యిచ్చువారమైయుంటాం.

---

సూచన

[1]William W. How, “We Give Thee but Thine Own,” *Songs of Faith and Praise,* comp. and ed. Alton H. Howard (West Monroe, La.: Howard Publishing Co., 1994).